సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



ప్రభుత్వ పథకాలపై మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మండలంలోని తట్టివారిపల్లె పంచాయతీ తురకపల్లె, వెంకప్పకోట గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు సర్పంచ్ సిద్ధలదీపా, వేమారెడ్డి, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగన్నరేళ్లుగా ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాంతాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకే ఓ వైపు ప్రాంతాలవారీగా అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అన్ని వర్గాల్లోని ప్రజలకు మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలుచేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99శాతం హామీలను అమలుచేసిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. గ్రామస్వరాజ్యం సాధనే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వసేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, అయితే వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో మరిన్ని సీట్లతో వైఎస్సార్ సీపీకి భారీవిజయం అందించి, అధికారం అప్పగించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో నాయకులు వెలుగుచంద్ర, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలు నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహి చంద్రబాబు

అధికారంలోకి వచ్చి మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిన నమ్మక ద్రోహి చంద్రబాబు అని ఎమ్మెల్యే నవాజ్ బాషా విమర్శించారు. మరోవైపు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని 99 శాతం హామీలు అమలు చేసిన జగనన్న సీఎంగా ఉంటేనే, పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. బుధవారం పట్టణంలోని అమ్మినేనివీధి సచివాలయ పరిధిలో వైనీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషా మొదట సచివాలయంలో వైఎస్సార్ సీపీ నాలుగన్నరేళ్ల పాలనలో వివిధ పథకాల రూపంలో ప్రజలకు అందించిన లబ్ధిని తెలిపే వివరాలతో కూడిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో పేదల తలరాత మార్చుతున్న సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. అర్హులకు సంతృప్తికరంగా పథకాలు అందుతున్నాయన్నారు. అర్హులై ఉండి పథకాలు అందని వారు తన దృష్టికి తీసుకువస్తే వారికి సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సొసైటీకాలనీ రామాలయం గుడి వద్ద స్థానిక నాయకులు, వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మునిశేఖర్, సదాశివారెడ్డి, పట్టణ కన్వీనర్ మునిశేఖర్, కౌన్సిలర్లు ఖాజా, శ్రీనివాసులు, నాయకులు రవి, షరీఫ్,శంకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సోంపల్లె -1 లో జరిగిన 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సీఎం జగన్‌లా గతంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందినట్లు చెప్పారు. ఎలాంటి సిఫారసులు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే తీసుకువస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు మళ్లీ గెలిపించాలని కోరారు. అనంతరం సోంపల్లె -1 పంచాయతీలో ప్రజలు లబ్ధిపొందిన పథకాలపై ఎంపీడీఓ అశ్విని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచులు విష్ణువర్ధన్‌రెడ్డి, జయచంద్రా, ఎంపీటీసీ క్రిష్ణప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జగనన్నకు చెబుదాం'

తంబళ్లపల్లె : ప్రజల సమక్షంలోనే సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జిల్లాస్థాయి అధికారులు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. మదనపల్లె ఆర్డీఓ మురళి, వీఆర్వో రాజేంద్ర ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, డీఎల్‌పీవో లక్ష్మీపతి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేంద్రనాథ్, చినరెడ్డి, చౌడేశ్వర్, భార్గవరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన సంక్షేమాన్ని చూసి ప్రజలు మరోసారి సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. మండలంలోని టి.సండ్రావారిపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. టి.సండ్రావారిపల్లి, తొగటపల్లి, సారకాయలపేట, కంభంవారిపల్లి, దూదేకులపల్లి గ్రామాల్లో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి అందిన లబ్ధిని వివరించడంతో పాటు సమస్యలపై విచారించారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నేరుగా ప్రజలకే లబ్ధి చేకూరుస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలలో సైతం ఇలాంటి పథకాలను ప్రవేశపెడుతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్యుత్ లైను మార్పు, కొత్త పోల్‌ల ఏర్పాటు, వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, రెవెన్యూ సమస్యలు, తాగునీటి వసతి, జగనన్న చేదోడు, ఆరోగ్యశ్రీ పథకాల వర్తింపు తదితర సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ లైను మార్పు, కొత్త పోల్‌ల ఏర్పాటుపై నెల రోజుల గడువులోపు వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలని ట్రాన్స్ ఏఈ ముజీబుర్ రెహ్మాన్‌ను ఆదేశించారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, తహసీల్దారు భాగ్యలత, ఎంపీడీఓ గంగయ్య, ఎంపీటీసీ సభ్యురాలు షాహీనా, భాస్కర్‌రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి, రసూల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో యువత జీవితాలు చిత్తు

మదనపల్లె ఆర్డీఓ మురళి



మాట్లాడుతున్న ఆర్డీఓ మురళి

కురబలకోట : మత్తుతో యువత జీవితాలు చిత్తు అవుతున్నాయి. మాదక ద్రవ్యాల మత్తు నుంచి యువత దూరమై చదువులపై దృష్టి సారిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆర్డీఓ మురళి అన్నారు. బుధవారం అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఉన్న వసతి గృహాల నిర్వాహకులు, విద్యార్థులకు బుధవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచం ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా మరో వైపు దిగజారి పోయే పరిస్థితులు ఎదురవుతుండడం విచారకరమన్నారు. మాదక ద్రవ్యాల ఊబిలో పడి ఎంతో మంది యువత జీవితాలు నాశనం చేసుకోవడం ఆందోళన కల్గిస్తోందన్నారు. యువతను మాదక ద్రవ్యాల నుండి దూరం చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. చీకటి వ్యాపారులు, స్వార్థపరుల కారణంగా చాపకింద నీరులా ప్రబలుతోందన్నారు. మత్తుకు అలవాటుపడితే చివరకు మరణానికి దారి తీయిస్తుందన్నారు. జీవితం విలువైనదన్నారు. మనసు మార్చుకుని వాటికి దూరమైతే ఉజ్వల భవిష్యత్తుతో అందమైన జీవితం సాధ్యం కాగలదన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



పీలేరు పోస్టల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

పీలేరు : పోరాటాలు చేయడం ద్వారా తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకోగలమని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యూ) పీలేరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. ఖాదర్‌బాషా, ఎస్. మస్తాన్ అన్నారు. బుధవారం స్థానిక తపాలా కార్యాలయం వద్ద రెండో రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తపాలా ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలన్నారు. జీడీఎస్ కాంట్రిబ్యూషన్ 10శాతం, డిపార్ట్‌మెంట్ 10శాతం కాంట్రాబ్యూషన్, తాత్కాలిక పెన్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి రాధాకృష్ణ, సాదిక్‌బాషా, సతీష్, చైతన్య, అబ్బన్న, సయ్యద్‌బాషా, హేమ పాల్గొన్నారు.

మదనపల్లె సిటీ : తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక హెడ్‌పోస్టాఫీసు ఎదుట ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆ యూనియన్ మదనపల్లె బ్రాంచి అధ్యక్షులు అమరనాథరెడ్డి మాట్లాడుతూ సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలన్నారు. కార్యక్రయంలో కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి నాగభూషణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు చంద్రావతి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న ఎన్‌ఎంయూ నాయకులు

పీలేరు రూరల్ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్‌ఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎం. రాజు అన్నారు. బుధవారం డిపో కార్యాలయం వద్ద ఎన్‌ఎంయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇంక్రిమెంట్లు, అరియర్స్ వెంటనే ఇవ్వాలన్నారు. గ్యారేజీ ఉద్యోగులకు స్పెషల్ టూల్స్ వెంటనే తెప్పించాలన్నారు. మెడికల లీవులో ఉన్నవారికి ప్రభుత్వ నిబంధనల మేరకు జీతం ఇవ్వాలని కోరారు. డిపోకు కొత్తబస్సులు తెప్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయూ డిపో అధ్యక్షుడు సి.వి. రమణ, వి.పి. నాయుడు, ఆదిరెడ్డెప్ప, సుబ్బరామయ్య, రఘు, రఫీ, సునీల్, హరి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిపో కార్యాలయం ఎదుట ధర్నా

మదనపల్లె సిటీ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎన్‌ఎంయూ ఆధ్వర్యంలో స్థానిక టు డిపో కార్యాలయం ఎదుట రెండో రోజు ఎర్రబ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి



విజిలెన్స్ కమిటీ సమావేశంలో నాయకులు, అధికారులు

మదనపల్లె : ఎస్సీ, ఎస్టీలపై దాడులను పర్యవేక్షించే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను ప్రతి మూడునెలలకో సారి క్రమం తప్పకుండా నిర్వహించాలని పలువురు దళిత, ప్రజాసంఘాల నాయకులు కోరారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్‌చాంద్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పీటీఎం.శివప్రసాద్ మాట్లాడుతూ...ఎస్సీ,ఎస్టీ కాలనీలకు హరిజనవాడలు పేర్లు తొలగించాలని పార్లమెంటరీ చట్టం చెపుతున్నప్పటికీ నేటికీ రెవెన్యూ అధికారులు అదే పేర్లతో వ్యవహారాలు జరపడం శోచనీయమన్నారు. పదేళ్లుగా పదే పదే సమస్యలపై వినతులు ఇస్తూనే ఉన్నామని, సమావేశాల్లో మినిట్స్‌బుక్‌లో నమోదు చేసినా నేటికీ అవి పరిష్కారం కాకుండా అలాగే ఉన్నాయన్నారు. దళితవాడల్లో శ్మశానవాటికల ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరగాలంటే పకడ్బందీగా దర్యాప్తు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో తాలూకా సీఐ శేఖర్, ఆర్ఐ రెడ్డెప్ప, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, మాలమహానాడు యమలాసుదర్శనం, ఎంఆర్‌పీఎస్ నరేంద్రబాబుమాదిగ, వెలుగుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10న కురుక్షేత్ర మహాసభ

మదనపల్లె సిటీ : విజయవాడలో వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 10న కురుక్షేత్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్ర ప్రకటించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల కంటే మాదిగలు తక్కువ అనే విషప్రచారాన్ని ఎండగడుతూ మాదిగ, రెల్లి,మోచి ఇతర ఉపకులాల జనాభా మాలల కంటే మూడు శాతం ఎక్కువగా ఉన్నారన్నారు. మా సత్తా చూపడానికి కురుక్షేత మహాసభ జరుపుతున్నట్లు తెలిపారు.

రక్తహీనత నివారణపై అవగాహన

పీలేరురూరల్ : రక్తహీనతపై అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు రక్తహీనత నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనత వల్ల అనేక వ్యాధులు శరీరంలోకి చొరబడుతాయని తెలిపారు. సరైన వయస్సు లేకుండా బాల్య వివాహాలు చేసుకోరాదని సూచించారు. రక్తహీనత ఎలా అరికట్ట వచ్చు, ఎలాంటి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలో అవగాహన కల్పించారు.

ఈవీఎంలపై అవగాహన

కలకడ : ఓటు వినియోగంలో ఈవీఎం పద్ధతి వినియోగించడం వలన చెల్లని ఓట్లు సమస్యరాదని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఈఓ మునీంద్రనాయక్, కార్యాలయ సిబ్బంది, పార్టీ నాయకులతో కలిసి ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించారు. బాక్స్‌లలో సిరా చుక్కలు వేయడం, రెండు చోట్ల వేటు వేయడం, రద్దు చేయడం వంటివాటికి అవకాశం లేకుండా ఈ విధానం ఎంతో ఉపయోగంగా ఉంటుందనఅనరు. ఎంపీడీఓ కార్యాలయసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● కరువు బృందం పర్యటన దృశ్యమాలిక



తంబళ్లపల్లె: గుండ్లపల్లెలో రైతులతో సమీక్షిస్తున్న కేంద్ర కరువు బృందం అధికారులు



బి.కొత్తకోట: గోళ్లపల్లెలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు



బి.కొత్తకోట: పశుసంవర్ధకశాఖ అధికారులతో మాట్లాడుతున్న కరువు బృందం

క్లుప్తంగా

బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు



మిట్స్ ప్రిన్సిపాల్‌ను అవార్డుతో సత్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్

కురబలకోట : అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు-23ను అందుకున్నారు. అనంతపురం జేఎన్‌టీయూలో జరిగిన అవార్డుల వేడుకల్లో వైస్ చాన్సలర్ రంగజనార్దన్ అవార్డును ఆయనకు అందజేశారు. కళాశాలకు ఎన్‌బీఏ, నాక్, ఏప్లస్, పరిశోధనలు, రీసెర్చ్ ఫండింగ్, విద్యార్థుల ప్రతిభ, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని అవార్డును అందజేశారు.

మండల బీజేపీ అధ్యక్షుల నియామకం

గుర్రంకొండ /కలకడ: మండల బీజేపీ శాఖ అధ్యక్షుడిగా సంగసముద్రం గ్రామానికి చెందిన రామాంజులును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. బుధవారం గుర్రంకొండలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత ఎన్నికలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలశాఖ అధ్యక్షుడిగా రామాంజులను ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. అలాగే కలకడ మండల శాఖ అధ్యక్షుడిగా గంగాపురం గ్రామానికి చెందిన ఆంజినేయులు నాయుడును నియమించినట్లు అసెంబ్లీ కన్వీనర్ పాత్తూరి శ్రీకాంత్ తెలిపారు.

టు టౌన్ ఎస్‌ఐగా వెంకటసుబ్బయ్య



మదనపల్లె : మదనపల్లె టు టౌన్ ఎస్‌ఐగా సి.వెంకటసుబ్బయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్‌ఐ వెంకటేష్ రాయచోటి ట్రాఫిక్ విభాగానికి బదిలీకాగా, నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎస్‌ఐగా పని చేస్తున్న వెంకటసుబ్బయ్య సాధారణ బదిలీల్లో మదనపల్లె టుటౌన్‌కు వచ్చారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

నూతన నియామకం



తప్పెట సాహిత్‌రెడ్డి

కేవీపల్లె : వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని నూతనకాల్వకు చెందిన తప్పెట సాహిత్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది వరకు పార్టీ యువజన విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేసిన సాహిత్‌రెడ్డి సేవలను గుర్తించి ఉపాధ్యక్ష పదవి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఉపాధ్యక్ష పదవి ఇవ్వడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.


క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కేవీపల్లె : కేవీపల్లె జెడ్పీటీసీ గజ్జెల శృతి ఆధ్వర్యంలో రూపొందించిన 2024 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను బుధవారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా వైఎస్సార్‌సీపీ నాయకులు కలసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని పేర్కొంటూ రూపొందించిన క్యాలెండర్ బాగుందని అభినందించారు. కొత్త సంవత్సరంలో వైఎస్సార్‌సీపీకి అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, గజ్జెల శీనరెడ్డి, రమేష్‌రెడ్డి, వి. నూర్జాహాన్, పద్మజ, పొత్తపు సతీష్‌రెడ్డి, సైఫుల్లాఖాన్, డాబా బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు అల్లాబక్ష్

పెద్దమండ్యం : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ అల్లాబక్ష్ కోరారు. మండలంలోని కలిచెర్లలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆరు మండలాలకు కన్వీనర్‌లను ప్రకటించారు. పెద్దమండ్యం కన్వీనర్‌గా మిరాజ్‌వలీ, కురబలకోట కన్వీనర్‌గా వాసు, కొత్తకోట కన్వీనర్‌గా వెంకటేష్, ములకలచెరువు కన్వీనర్‌గా శ్రీనివాసులురెడ్డి, పిటిఎం కన్వీనర్‌గా బాబ్‌జాన్, తంబళ్లపల్లె కన్వీనర్‌గా గోపాల్‌రెడ్డిలకు నియామకపత్రాలు అందజేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్ఎండి ఇస్మాయిల్, సోముశేఖరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో తాగునీటి బోరు



తాగునీటి బోరును ప్రారంభిస్తున్న గ్రామస్తులు

కలికిరి : పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి నిధులతో మండలంలోని పత్తేగడ గ్రామం కుక్కలొడ్డులో తాగునీటి సమస్య పరిష్కారమైంది. గ్రామంలో తాగునీటి సమస్యపై గ్రామస్తులు ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు కావడంతో గ్రామంలో నూతనంగా బోరు, బోరుకు విద్యుత్‌లైన్, సర్వీసు ఏర్పాటు చేశారు. పైపులైను పనులు పూర్తి చేసి బుధవారం గ్రామంలో తాగునీటి బోరును ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాగునీటి సమస్యపై ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి వసతి కల్పించడం హర్షనీయమన్నారు.

మిషన్ ఇంద్రధనస్సు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ

కేవీపల్లె : మిషన్ ఇంద్రధనస్సు టీకాల కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని సారకాయలపేట, వగళ్లలో నిర్వహించిన టీకాల కార్యక్రమాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ, సెషన్ నిర్వహణకు అవసరమైన సామగ్రి, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన పిల్లలందరికీ తప్పకుండా టీకాలు వేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి భాగ్యలక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పీ చంద్రమైత్రిసుధ, లోకేశ్వరి, ఆరోగ్య కార్యకర్త రహీనబేగం, సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి
– డీసీహెచ్‌ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్



రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ డేవిడ్ సుకుమార్

తంబళ్లపల్లె : గ్రామీణ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలు, ఓపీ, ల్యాబ్, ఎక్స్‌రే, ఫార్మసిస్ట్, మెటర్నటీ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. పనితీరుపై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్యను ఆరా తీశారు. ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఆయన వెంట డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్‌లు తేజశ్వి, శ్రీకాంత్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

In The Court of the Additional Senior Civil Judge: Madanapalle

I.A.No. 458/2023

I.P.No. 22/2020

Petitioner : L.G. Venkatesh

// verses//

Respondents : A.Khadar Basha and another

NOTICE TO 1st RESPONDENT

Sri A. Khadar Basha S/o Maqbul Saheb, aged about 54 years,Muslim Business, Residing in D.No.17-89-1-6, Near Siddhartha School, NVR Street, Madanapalle,Chittoor district.

Please take notice that the above I.P. is stands posted for giving notice to you on 22-12-2023 to appear before the Honorable Court at 10:30 AM on that day either by person or through your counsel to represent the matter on your behalf. If you fail to appear on that day before the Honorable Court , the matter will be decided in ex-parte.

// By order of the Court //

Advocate for Petitioner

K.GOPALA KRISHNA,
B.A.,L.L.B., ADVOCATE
D.No.15/285/6, Upstairs,
Burma Street, Madanapalle - 517325,
Annamayya District, A.P.